# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 18-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:148 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### తల్లిపై కొడుకు పైశాచికం..

సభ్య సమాజం తలదించుకునే అత్యంత దారుణమైన ఘటన దేశ రాజధాని ఢిల్లీలో వెలుగుచూసింది. కన్నతల్లిపైనే ఓ కిరాతక కొడుకు అత్యాచారానికి పాల్పడ్డాడు. తన చిన్నతనంలో తల్లికి ఇతర సంబంధాలు ఉన్నాయనే పగతో, ఆమెను శిక్షించేందుకే ఈ పైశాచికానికి ఒడిగట్టినట్టు చెప్పడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘోరానికి సంబంధించి 39 ఏళ్ల నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

### పుతిన్ కు మెలానియా లేఖ

రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిలవరించాలంటూ అమెరికా ఫస్ట్ లేడీ మెలానియా ట్రంప్ పుతిన్ కు ఓ లేఖ రాశారు. అలస్కాలో జరిగిన భేటీలో డొనాల్డ్ ట్రంప్ తన భార్య రాసిన లేఖను పుతిన్ కు అందజేసినట్లు సమాచారం. ఈ లేఖలో ఉక్రెయిన్ పేరును ప్రస్తావించనప్పటికీ.. అక్కడ ప్రాణాలు కోల్పోతున్న చిన్నారులపై మెలానియా ఆందోళన వ్యక్తం చేశారు.

## తెలంగాణలో భారీ వర్షాలు

### అందుబాటులోకి టోల్ ఫ్రీ నెంబర్

- సహాయక చర్యలకు వీలుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ఈఎన్‌సీ కార్యాలయంలో ప్రత్యేక ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ప్రతి సర్కిల్ స్థాయిలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు



హైదరాబాద్,ఆగస్టు17,(నిజం చెపుతాం) తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ, అత్యంత భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర స్థాయిలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. రహదారుల్లో ఇబ్బందులు, ఇంజినీరింగ్ సమస్యలు తలెత్తితే ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా 040 - 35174352 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.

## రైతుల తరుపున పోరాడతాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ఎంతో ప్రచారంలో ఉన్న "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టుకు భవిష్యత్తు లేదు
- ఫార్మా సిటీ భూములను రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం నెరవేరది
- కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన 56 గ్రామాలలో విస్తరించి ఉన్న 20,000 ఎకరాల ఫార్మా సిటీ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది



హైదరాబాద్: ఎంతో ప్రచారంలో ఉన్న "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టుకు భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్అన్నారు. తన కుటుంబం, స్నేహితుల ప్రయోజనం కోసం హైదరాబాద్ ఫార్మా సిటీ భూములను రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(ఆశయం నెరవేరదని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన 56 గ్రామాలలో విస్తరించి ఉన్న 20,000 ఎకరాల ఫార్మా సిటీ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూమిని విడిచిపెట్టారని.. కానీ ఇప్పుడు మోసపోతున్నారని తెలిపారు. "ప్రతి ఎకరాన్ని రైతులకు తిరిగి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. బదులుగా, 'ఫ్యూచర్ సిటీ' ముసుగులో ఈ భూములను రియల్ ఎస్టేట్ కోసం చూస్తోంది" అని ఆయన అన్నారు.ఫార్మా కంపెనీలకు కేటాయించిన భూముల భవితవ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దృష్టి లేని నాయకుడని, అతని నిర్ణయాలు ప్రజాధనాన్ని వృధా చేయడానికి దారితీస్తాయని కేటీఆర్ అన్నారు. "ఒక తెలివితక్కువ నాయకుడు రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు ఏమి జరుగుతుందో దానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ" అని తెలిపారు. 2013 భూసేకరణ చట్టాన్ని ఉటంకిస్తూ, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ప్రైవేట్ వ్యాపార ప్రయోజనాల కోసం మళ్లించలేమని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు సంవత్సరాల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్‌ను హెచ్చరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎవరినీ శత్రువుగా చూసే ఉద్దేశం లేదన్న రేవంత్ రెడ్డి
- ఎవరో నచ్చలేదని ఈ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే మూర?త్వమే
- తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం
- ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోం



హైదరాబాద్,ఆగస్టు17,(నిజం చెపుతాం) తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా, వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర?త్వం ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సుల వల్లే ప్రజల సమస్యలను పరిష్కరించే అవకాశం తనకు లభించిందని ఆయన అన్నారు.తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## గీత కార్మికులకు ఏపీ సర్కార్ మరో గుడ్ న్యూస్

- త్వరలో ఆదరణ 3.0 పథకం
- గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందిస్తామన్న మంత్రి సవిత
- విజయవాడలో సర్దార్ గౌత లచ్చన్న 116వ జయంతి సభలో నివాళులర్పించిన మంత్రులు, నేతలు

అమరావతి,ఆగస్టు17,(నిజం చెపుతాం) గీత కార్మికులకు ఏపీ సర్కార్ మరో శుభవార్త తెలిపింది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇదివరకే గీత కార్మికులకు మద్యం దుకాణాలు, బార్‌ల కేటాయింపులో రిజర్వేషన్ కల్పించిన విషయం విదితమే.



తాజాగా గీత కార్మికులకు ఆదరణ %-% 3 పథకం ద్వారా ద్విచక్ర వాహనాలు అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని మంత్రి ఎస్. సవిత వెల్లడించారు.

## కేంద్రం నుండి అన్ని రకాల సహాయం అందిస్తాం

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: కథువాలో సంభవించిన మేఘా విస్ఫోటనంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాఆదివారం జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో మాట్లాడారు. కేంద్రం నుండి అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఆదివారం తెల్లవారుజామున కథువాలో జరిగిన రెండు వేర్వేరు మేఘాల విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడిన సంఘటనలలో ఏడుగురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు.

## రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ నెంబర్ వన్

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్: నిర్మాణరంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. ఆదివారం క్రెడయ్ ప్రాపర్టీ షో కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మన్నిక గల ఇల్లు నిర్మించాలని, రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ నెంబర్ వన్ అని అన్నారు.వరంగల్ లో విమానాశ్రయం రాబోతుందని, ఆదిలాబాద్ లోని డిఫెన్స్ ఎయిర్ పోర్టును ప్రజా విమానాశ్రయంగా మారుస్తామని తెలిపారు.

## రష్యాలో ఓ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం


- రియాజాన్ ప్రాంతంలోని ఒక ఎలాస్టిక్ ప్లాంట్‌లో చెలరేగిన మంటలు
- మాస్కోకు 250 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం
- 11 మంది మృతి
- గన్ పౌడర్ వర్క్ షాప్‌లో పేలుడుతో ప్రమాదం



రష్యాలోని షిలోవ్‌స్కీ జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. రియాజాన్ ప్రాంతంలోని ఒక ఎలాస్టిక్ ప్లాంట్‌లో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందగా, 130 మందికి పైగా గాయాల పాలైనట్లు రష్యా అత్యవసర సేవల విభాగం అధికారులు వెల్లడించారు.

## దేశ విభజన పాపం కాంగ్రెస్‌దే..

- దేశ విభజనపై పాఠశాలల కోసం ఎన్సీఈఆర్టీ ప్రత్యేక మాడ్యూల్
- విభజనకు కాంగ్రెస్, జిన్నా, మౌంట్‌బాటెన్‌లే కారణమని వెల్లడి
- అధికార మార్పిడిని ముందుకు జరిపి మౌంట్‌బాటెన్ గందరగోళం సృష్టించారని వ్యాఖ్య
- ఎన్సీఈఆర్టీ వాదనపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ




ఆగస్టు17,(నిజం చెపుతాం) స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా దేశ విభజన నాటి గాయాలు, దాని వెనుక ఉన్న కారణాలపై చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో, దేశ విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీని బాధ్యురాలిని చేస్తూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) పాఠశాలల కోసం రూపొందించిన ఒక ప్రత్యేక మాడ్యూల్ ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది."విభజన గాయాల స్మారక దినం" సందర్భంగా ఎన్సీఈఆర్టీ ఈ ప్రత్యేక పాఠ్యాంశాలను విడుదల చేసింది. దేశ విభజన అనేది కేవలం ఒక వ్యక్తి చర్య కాదని, దీని వెనుక మూడు ప్రధాన శక్తులు ఉన్నాయని ఈ మాడ్యూల్‌లో స్పష్టంగా పేర్కొంది. విభజనను ప్రచారం చేసిన మహమ్మద్ అలీ జిన్నా, దానికి అంగీకరించిన కాంగ్రెస్, విభజనను అమలు చేయడానికి వచ్చిన లార్డ్ మౌంట్‌బాటెన్..

## తెలంగాణ ఆర్టీసీలో కొలువుల జాతర

### 3 వేల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

- తొలి దశలో 1500 కండక్టర్ పోస్టుల భర్తీ
- 12 ఏళ్ల తర్వాత కండక్టర్ పోస్టుల భర్తీకి చర్యలు
- ప్రభుత్వ అనుమతి కోసం ఆర్టీసీ ప్రతిపాదనలు
- ఆమోదం లభించగానే నోటిఫికేషన్ వెల్లడి
- కార్యకలాపాలను సజావుగా నడిపేందుకు కొత్త నియామకాలు



తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ)లో పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధమైంది. దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కండక్టర్ పోస్టుల నియామకానికి అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం 3 వేల ఖాళీలను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, మొదటి విడతలో భాగంగా 1500 కండక్టర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు.

## జమ్మూకశ్మీర్‌లో మళ్లీ జల ప్రళయం

- ఆకస్మిక వరదలతో ఓ గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్
- రైల్వే ట్రాక్, జాతీయ రహదారి ధ్వంసం
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికార యంత్రాంగం
- ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరిక



జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గత రాత్రి కురిసిన భారీ వర్షాలు నలుగురి ప్రాణాలను బలితీసుకున్నాయి. మరికొందరు గాయపడ్డారు. వరద ప్రవాహం కారణంగా ఒక గ్రామానికి బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది.

# పటేల్ గూడెంలో నూతన కుమ్మరి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



ఆలేరు ఆగస్టు 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆదేశాల మేరకు ఆగస్టు 17వ తేదీ ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్,కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్,కో కన్వీనర్ జీవిలికపల్లి సత్యనారాయణ లు హాజరయ్యారు.వారి సమక్షంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా తాడూరి గణేష్,ఉపాధ్యక్షుడిగా తాడూరి లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా తాడూరి సంపత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం బలంగా ఎదగాలంటే మనందరం ఐక్యంగా నిలబడాలనీ,ఐక్యతే మన శక్తి పూర్వీకులు అందించిన సంప్రదాయాలు,వృత్తులు కేవలం జీవనాధారమే కాదు,అవి మన గౌరవం,మన సాంస్కృతిక వారసత్వం,వాటిని కాపాడటం మన బాధ్యత అనికొత్తగా ఏర్పడిన ఈ కమిటీ మన కులానికి దిశానిర్దేశం చేసే దీపస్తంభం కావాలనీ ప్రతి ఒక్కరి సహకారం,కృషితో కుమ్మరి సంఘం భవిష్యత్తు మరింత వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు.తాజాగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంగాధారి మహేందర్,విజ్జగిరి లక్ష్మీనారాయణ,గంగాధారి శ్రావణ్ కుమార్,గంగదారి కిరణ్ కుమార్,తాడూరి భలభూచయ్య,తాడూరి బాల్ నర్సయ్య,తాడూరి రాములు,తాడూరి చంద్రశేఖర్,తాడూరి బాలరాజు,తాడూరి మధు,తాడూరి రాజశేఖర్,తాడూరి నాగరాజు,తాడూరి భానుచెందర్,నాగయ్యపల్లి ప్రసాద్,నాగయ్యపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సుధీర్ కుమార్‌కు జాతీయ సోషల్ సామ్రాట్ పురస్కారం



ఆలేరు ఆగస్టు 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగాధరి సుధీర్ కుమార్ కు జాతీయ సోషల్ సామ్రాట్ పురస్కారం లభించింది.సమాజ సేవా రంగంలో విశేష కృషి చేసినందుకు ఈ పురస్కారం అందించారు.హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,సీనియర్ ఆర్టిస్ట్ బాబు మోహన్,మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం హాజరయ్యారు.వారి చేతుల మీదుగా శాలువాతో సన్మానం పొంది సుధీర్ కుమార్ జాతీయ సోషల్ సామ్రాట్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ అవార్డు అందుకోవడం గర్వకారణం.ఇది నాకు మరింత ప్రేరణనిచ్చింది.భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేయడానికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. శ్రీనివాసరాజు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**- హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ హరే రామ నామస్మరణ భక్తులతో మారు మోగిన ప్రాంగణం**

**- కుటుంబాల సమేతంగా అభిషేకాలు పల్లకి సేవలు ప్రత్యేక పూజలు**

**- భక్తులను ఆకట్టుకున్న గీతా నృత్య ప్రదర్శనలు**

**- సంపూర్ణ అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న వేలాది మంది భక్తులు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 17(నిజం చెపుతాం)విష్ణుం వందే జగద్గురుం... భక్తవత్సలం నల్లని రూపంలో లోకాలను వెలిగించిన దేవ దేవుడు... మురళి గానంతో మనసులను దోచిన మాధవుడు... గోపికల హృదయాలను దోచుకున్న గోపాలుడు... అందరికీ గీతోపదేశం చేసిన అర్జునునికి సారధి.... ద్వాపర యుగాన్నికి వెలుగులు నిచ్చిన కరుణామయుడు...భక్తుల కష్టాలను తీర్చే కలియుగ దైవం దివ్య మంగళ స్వరూపుడు జగనాథుడైన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ భువనగిరి సెంటర్ విద్యానగర్ స్వరూప సిద్ధి దాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. హరే కృష్ణ... హరే కృష్ణ.. హరే రామ.. హరే రామ... రామ రామ హరే హరే... కీర్తనలతో భక్తులతో కళా ప్రాంగణంలో మారు మోగింది. ఉదయకాలంలో వేద మంత్రోచ్చారణలో ప్రత్యేకంగా దివ్య మంగళ స్వరూపుడైన జగన్నాథుడు శ్రీకృష్ణుడు రాధలను ప్రత్యేక విద్యుత్ అలంకరణలో ప్రతిష్టించారు. భక్తుల కోసం ప్రత్యేక దర్శనం కోసం క్యూ లైన్ ను అన్ని వసతులను ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్వామివారి భక్తుల కోసం గురుపూజ,అనంతరం కృష్ణ కథ,అభిషేకాలు,మహా హారతి,పల్లకి సేవలు భక్తులు దర్శించుకున్నారు.ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలనుసాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు,గీతా ప్రదర్శనలు,నాటికలు, కీర్తనలు,భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా ప్రదర్శించిన వారికి ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. అనంతరం సంపూర్ణ అన్న ప్రసాద వితరణలో వేలాది భక్తులు పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషా ధారణలు,జపమాల మెడిటేషన్ శ్రీకృష్ణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విశ్వంభర విశాల్ ప్రభు,మాధవి గోపీనాథ్ ప్రభు,పూరి చెందిన సాయి విష్ణు ప్రభు,రైస్ మిల్లర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపునూరి నాగభూషణం,జిల్లా అధ్యక్షుడు మార్త వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,అశోక్ ప్రభు,నరసింహ ప్రభు,ఆంజనేయులు ప్రభు,యశ్వంత్ ప్రభు,కృష్ణ కాంత్ ప్రభు,సత్యం ప్రభు,సంజయ్ ప్రభు, జగన్నాథ్ ప్రభు,ప్రశాంత్ ప్రభు, ఆశిష్ ప్రభు,ఆదిత్య ప్రభు,మాతాజీలు,స్వామివారి సేవకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో కూలిన పూరీ గుడిసె ఇల్లు..

**- ప్రభుత్వం ఆదుకోవాలన్న బాధితుడు...**

ర్సంపేట ఆగస్టు 17 నిజం న్యూస్.గ త నాలుగు రోజుల నుంచి ఏడ తెరిపిలేని వర్షాలు కురుస్తున్నడంతో నర్సంపేట నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లోని పూరి గుడిసెలు, రేకుల ఇండ్లు కురుస్తున్న వర్షాలకు నీరు నిలవడంతో ఇండ్లు కుంగిపోయి శిథిలవస్థకు చేరుకున్నాయి. పూరీ గుడిసెల ఇల్లు కొన్ని పూర్తిగా కూలిపోయాయి దీంతో గ్రామాల్లోని బాధితులు ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట మండలం పాత మగ్దనపురం గ్రామానికి చెందిన జన్ను చంద్రయ్య పూరీ గుడిసె ఇల్లు వర్షపు నీరు నిలిచి గోడలు కూలీ గుడిసేకు ఉన్న కర్ర వాసాలు, మొగురాలు పొంగిపోయి రెండు వైపులా పూర్తిగా పూరి గుడిసె ఇల్లు కూలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక ఉద్యమకారుడు. నర్సంపేట మండలం అధ్యక్షులు. కొర్ర గవార్ సింగ్....నర్సంపేట మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పూరిగుడిసె ఇండ్లు, పెంకుటిల్లు, రేకుల ఇల్లు పాక్షికంగా దెబ్బతిని గ్రామాలలో, తండాలలో ఇండ్లు కూలిపోయాయి కొన్ని ఇండ్లు వర్షపు నీరు నిలవడంతో కృంగిపోయి పూర్తిగా కూలిపోయాయని అన్నారు. ప్రభుత్వ అధికారు లు గత సంవత్సరంలో కూలిపోయిన ఇండ్ల విషయంలో నిర్లక్ష్యం వాయించారని, గత పది రోజుల నుంచి వర్షాలు పడుతున్న అదే నిర్లక్ష్యంలో వ్యవహరిస్తూ అధికారులు



పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నా



# బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 17(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదివారం రోజు బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ చంద్రకళ అక్కయ్య మాట్లాడుతూ... శ్రీకృష్ణుడి జన్మ రహస్యం యొక్క రహస్యమును వివరంగా తెలియపరిచారు. శ్రీకృష్ణుడు అందరికీ ఆదర్శవాది అని, సర్వ గుణ సంపన్నుడు అని సంపూర్ణ నిర్వీకారుడు అని మర్యాద పురుషోత్తముడు అని అతడిని జీవితంను ఆదర్శంగా తీసుకొని అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రెటరీ,కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఆ శ్రీకృష్ణుడి మహిమలు ఎనలేనివని అని, ఈశ్వరియ బ్రహ్మకుమారిస్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమములు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అన్నారు. ఈ జన్మాష్టమి వేడుకలలో హాజరైన వారిలో బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకులు బికె చంద్రకళ అక్కయ్య,బికే రామేశ్వర్ విచ్చేసి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రెటరీ,కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,బాలేశ్వర్ మొదలగువారు హాజరైనారుఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణ రాధావేషధారణతో, నృత్యాలతో ఆహుతులను అలరించారు.తదనంతరంఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం నిర్వాహకులు నాగలక్ష్మి అక్కయ్య మాట్లాడుతూ...శ్రీకృష్ణుడు ఈ భూమిపై అవతరించి లోక కళ్యాణం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,సరోజినీ మాత,రామేశ్వర్,బీకే చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రాయగిరి బోనాల పండుగ వేడుకలో పాల్గొన్న పిసిసి డెలీగేట్ తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 17(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో ఆదివారం రోజు బోనాల పండుగ వేడుకలో పిసిసి డెలీగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమ్మవారి దయవల్ల అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రశాంతంగా బోనాలు ఉత్సవాలు నిర్వహించుకోవాలని శ్రావణ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల యాదగిరి,అవుశెట్టి పాండు యాదవ్,కూర శివ కుమార్,బొజ్జ నవీన్,మల్లేష్ యాదవ్ యాదవుల సంఘం అధ్యక్షుడు మచ్చ రాజు యాదవ్,దాసరి శ్రీనివాస్,కరుణాకర్,అవుశెట్టి కిట్టు యాదవ్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పలుగుల మైసమ్మ తల్లి బోనాల పండుగ





తుర్కపల్లి, ఆగస్టు 17(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుకుల మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్, మాజీ చైర్మన్ పలుగుల మల్లేష్, వెంకటేశ్వర్లు,మధు ప్రకాష్, రజిని కుమార్,అవినాష్, మహేందర్,రమేష్ ప్రేమ్ చందర్,రాజేష్,గోనె రవి,సంజీవ,శ్రీనివాస్, గడీల పాండు, ఆకుల శ్రీనివాస్,కొండ బాబు శేఖర్ దుదుక శ్రీరాములు బోర్ల రామచంద్రం కలకొండ వెంకట చారి శ్రీపతి మల్లేష్ చిన్నూరి దానయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ విస్తృత స్థాయి పర్యటన.





బయ్యారం:ఆగస్టు.17.(నిజం చెపుతాం)రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం జిల్లాలో వరదల వలన సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉ ండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ స్థాయి నుండి ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకొవడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం,మంత్రి ఆదేశించినందున ఆదివారం అందరూ వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులలో నిర్వహిస్తున్నారుఈ నేపథ్యంలో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, బయ్యారం మండలంలో పెద్ద చెరువు,నామాలపాడు (లో లెవెల్ వంతెన)మండలానికి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.అలాగే మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి బృందం తో కలిసి చెరువులు, కుంటలు ,వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యాత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందని,సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని, అధికారులు హెడ్ క్వార్టర్ మైంటైన్ చేస్తూ ఉన్నారని పూర్తిస్థాయిలో ప్రస్తుతానికి జిల్లాలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు,హరిప్రసాద్,డాక్టర్ కిరణ్ కుమార్,స్థానిక తహసీల్దార్ నాగరాజు,సీఐ రవి కుమార్,ఎంపీడీవో విజయ లక్ష్మి, సంబంధిత ఇరిగేషన్ ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.

# పొగట్టుకున్న ఫోన్లు తిరిగి ఇచ్చుటలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుంది జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్

తొర్రూర్ ఆగస్టు 17(నిజం చెప్పుతాం) ఆదివారం స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ పర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ తొర్రూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన మల్లె పాక రామాంజనేయులు తుంగతుర్తి నియోజకవర్గం గత రెండు వారాల క్రితం పోగొట్టుకున్నాడు, దానితో స్థానిక ఎస్సై ఉపేందర్ చొరవతో నరేష్ పనిచేసి మొబైల్ ట్రాక్ చేసి తెప్పించడం జరిగింది, ఈరోజు ఏఎస్ఐ అంజమ్మ, ఆధ్వర్యంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్, రాజశేఖర్ టీం ద్వారా ఫోన్ తిరిగి ఇప్పించడము అభినందనీయమని అన్నారు, ఇలాంటి కార్యక్రమాలు చేయడం పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని



అన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# గణేష్ మండపాల నిర్వహణలో భద్రత, నియమనిబంధనలు తప్పనిసరి

**- జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్"లి**

**- భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.**



మహబూబ్ నగర్ ఆగస్టు 17 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవలి జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు:గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే..ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను ఏర్పాటు చేయరాదు.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి..భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.13.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.14.అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను లేదా %ణఖుశ్రీ% 100 నంబర్ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్ సూచించారు.

# పాత.. కొత్త.. గ్యాప్ లొద్దు..

**- కలిసి పనిచేద్దాం.. కాషాయ జెండా ఎగరేద్దాం**



జడ్చర్ల ఆగస్టు 17, (నిజం చెపుతాం)పార్టీమండల అధ్యక్షుల శిక్షణా శిబిరంలో ఎంపీ డీకే. అరుణమ్మ దిశా నిర్దేశంశంషాబాద్ లోని సెరనీ రిసార్ట్ లో ఆదివారం బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణా శిబిరం రెండో రోజు మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల మండల అధ్యక్షుల శిక్షణాశిబిరంముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణస్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం మండల అధ్యక్షుకు, నాయకులు, కార్యకర్తల సమాయత్తంపై దిశా నిర్దేశం చేసిన ఎంపీ డీకే. అరుణఈ సమావేశంలో పాల్గొన్ని మహబూబ్ నగర్, నారాయణపేట, గద్వాల, నాగర్ కర్నూల్ , వనపర్తి జిల్లాల ముఖ్య నాయకులు, మండలాధ్యక్షులు కామెంట్స్కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ మోసలను ప్రజలకు వివరించాలి – డీకే.అరుణకేంద్రం నిధులను రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలా మల్లించుకుంటుందొ ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలి అవినీతి రహిత పాలన రావాలంటే..రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాల్సిందేఇందుకోసం కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం అవ్వాలి, వారి సమస్యల పరిష్కారానికిచొరవచచూడాలికొత్త – పాత – అదో రోతపార్టీలో కొత్త పాతలన్న భేదాలు మొత్తానికి తీసెయ్యాలిరాజకీయాల్లో నిలదొక్కుకోవాలంటే కొత్త బలగం రావాల్సిందేకొత్తగా చేరిన వారైనా.. పార్టీలో కొన్నేళ్లుగా కొనసాగుతున్నవారైనా ఎవరైనా పార్టీ గెలుపుకోసం పని చేయాల్సిందేమన బలాన్ని పెంచుకోవాలంటే చాలామంది కొత్తవాళ్లు బిజెపి లోకి రానివ్వాల్సిందేపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ పూర్తి సమయం ఇచ్చి మండల అధ్యక్షులు పని చేయాలితెలంగాణలో పార్టీ గెలిచే వరకు కార్యకర్తలుగా మన ప్రయత్నం ఆపే ప్రసక్తే లేదుప్రజలు సిద్ధంగా ఉన్నారుగత పదేళ్ల బీఆరెస్ పాలన చూశారు.. ఇప్పుడు కాంగ్రెస్ మోసపూరిత పాలన చూస్తున్న ప్రజలు బీజేపీకి తెలంగాణలో అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు ఆ ఛాన్స్ ను మనమంతా మిస్ చేసుకోవద్దుమీరు చేయాల్సిందల్లా..బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేసుకోవాలిమండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు వేసుకోండి ఏ బాధ్యతలు ఎవరికి అప్పగించాలి, పార్టీ లైన్ ఏంటి, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకలోకి ఎలా తీసుకెళ్లాలో స్టడీ చేయండి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఓ రిపోర్ట్ తయారు చేసుకోండి మీమీ మండలాల పరిధిలోకేంద్రం నుంచి ఇప్పటి వరకు ఎన్ని నిధులొచ్చాయి. ఏంతమండి ప్రజలకు లబ్ధి చేకూరుతోందిన్న కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లండి వారం 3 రోజులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ అలవాటు చేసుకోవాలి– ఈ విషయాలన్నీ చెప్పి అడిగితే ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారుఇప్పటికే రాష్ట్రంలో 8 అసెంబ్లీ స్థానాలు, 8 పార్లమెంట్ స్థానాల్లోమనల్నినిలెబ్టారుఅంతేకాదు ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలొచ్చిన బిజెపి కి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు గెలిస్తేనే రేపు రాష్ట్రంలో మనం అధికారంలోకి వస్తామన్న నమ్మకం కలుగుతుంది

# వర్షానికి ఇల్లు కూలింది

జడ్చర్ల ఆగస్టు 17, (నిజం చెపుతాం) మండలంలోని గంగాపురం గ్రామంలో సత్తెమ్మ సత్తయ్య అనే కుటుంబం నివసిస్తుంది . గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి అర్ధరాత్రి టైంలో ఇల్లు కూలిపోయినది కూలిపోయిన సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబీకులు మరో రూములో నిద్రిస్తుండగా అకస్మాత్తుగా వెనక రూము నుంచి కూలిన చప్పుడు రావడంతో భయపడుకొని బయటికి కుటుంబ సభ్యులు రావడంతో. పెను ప్రమాదం తప్పింది



# ఆదర్శ ప్రజ నాయకుడు 10 వర్ధంతి కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 17(నిజం చెప్పుతాం) నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు,అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు.ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ...నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు.అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల



పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, ఎండి యాకూబ్,గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు,ప్రజలకు తగు సూచనలు చూసిన ఎస్పీ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 17 నిజం న్యూస్ గత రెండు రోజుల నుంచి జిల్లాలో పరిధిలో ఎడ్జెర్ల చెరువు మరియు పురుషోత్తమ గూడెం బ్రిడ్జి ని సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు, చెరువు లు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అనవసర ప్రయాణాలు చేయవద్దు అని సూచించారు అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించడం జరిగిందని సూచించామని తెలిపారు.అలాగే రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.అలాగే ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు



గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్టు, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని .ఈ సందర్భనలో సీఐ రాజ్ కుమార్ ,ఎస్ఐ సతీష్ , సిబ్బంది పాల్గొన్నారు

# పేకాట స్థావరం పై గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక దాడి..

రామగుండం ఆగస్టు 17, (నిజం న్యూస్)ఐదుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్ 1,06,000.రూపాయల నగదు,04 మొబైల్ ఫోన్ లు స్వాధీనం

పరారిలో మరో ముగ్గురు...

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి 5 ఇంక్లైన్,ఈద్గా వెనుక చెట్ల పొదలలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,06,000 రూపాయల నగదు,03 సెల్ ఫోన్ లు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.పోలీసు వారి రాకను గమనించి ముగ్గురు పారిపోవడం జరిగింది.పట్టుబడిన వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.

నిందితుల వివరాలు

ఏ-1) మహమ్మద్ బసిరుద్దీన్ సన్నాఫ్ మోహినుద్దీన్,46 ఇయర్స్,అశోక్ నగర్, గోదావరిఖని.

ఏ-2) గరిగంటి సదయ్య సన్నాఫ్ లక్ష్మీ నరసయ్య,40 ఇయర్స్ మచ్చుపేట్,ముత్తారం మండలం,పెద్దపల్లి జిల్లా.

ఏ-3) రాగం సత్తయ్య సన్నాఫ్ రాజయ్య,55 ఇయర్స్,పద్మావతి కాలనీ గద్దె రాగాడి తిమ్మాపూర్ మంచిర్యాల్.

ఏ-4) భాసినేని సత్యనారాయణ సన్నాఫ్ భీమ్ రావు,ముత్యాల రామగిరి మండలం పెద్దపల్లి జిల్లా.

ఏ-5)కుమ్మరి కుంట లింగమూర్తి సన్నాఫ్ ఒదయ్య,విఠల్ నగర్, గోదావరిఖని.

పరారీలో ఉన్న నిందితుల వివరాలు

ఏ-6) కొవ్వూరి శ్రీను, బేగంపేట %శ%- రోడ్డు రామగిరి,మండపెద్దపల్లి జిల్లా.

ఏ-7)బొల్లంపల్లి రాజు గౌడ్,బేగంపేట %శ%- రోడ్డు రామగిరి మండలం, పెద్దపల్లి జిల్లా.

ఏ-8)గోడిసేలా సతీష్, 8 ఇంక్లైన్ కాలనీ.

# రాబోయే 2 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం ఆగస్టు 17, (నిజం న్యూస్) పెద్దపెల్లి జిల్లాకు యెల్లో అలర్ట్ జారీభారీ వర్షాల నేపథ్యంలో .. పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్రానున్న 2 రోజుల పాటు, పెద్దపల్లి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో.. ఏర్పడిన వాయుగుండం కారణంగా..మన పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 18,19 తేదీలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వర్షాలు కురిసే అవకాశం ఉందని,పెద్దపల్లి జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగిందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# విధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు

**- వెంటన్నే విధి దీపాలు వేయకపోతే ఉద్యమాలు తప్పవు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,17( నిజం న్యూస్) శనివారం రోజు రాత్రి 7-30 కి మహబూబాబాద్ పట్టణంలో నేషనల్ హైవే 365 పై సెంటర్ లైటింగ్ ను వెర్పాటు చెయ్యాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట బైపాస్ నుండి ఇల్లందు బైపాస్ వరకు కోవత్తిలతో ర్యాలీ నిర్వహించారు అనంతరం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మున్సిపాలిటీ మాజీ ఫ్లొర్ లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోని 36వార్డులతో పాటు నర్సంపేట రోడ్డు నుండి ఇల్లందు బైపాష్ రోడ్డునేషనల్ హైవే 365 లో ఉన్న సెంటర్ లైటింగ్ గత 2నెలల నుండి లైటింగ్ రాక పరిసరాల ప్రజలతో పాటు రవాణా దారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు అటుగా వెళ్తున్న వెహికల్ రవాణాదారులు రాత్రి వేళల్లో లైటింగ్ లేక తరచు యక్షిడెంట్ లు జరుగుతున్నాయని మరియు పాములు కుక్కలా బెడధతో ప్రజలు బయప్రంతులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యకం చేసారు అలాగే పట్టణంలోని 36వార్డుల్లో విధి దీపాలు రాక రాత్రి వేళల్లో పాములు పురుగులు కుక్కలా బెడధతో వర్షాకాలంలో రోడ్లపై నీటి గుంతలు కనరక పాదాచారులు పడిపోతున్నారని విద్యుత్ స్థంబాల కరెంటు వైర్లు షార్ఘుషాట్ తో ప్రమాదాలు జరుగుతున్నవని తెలిపారు విధి దీపాలు సెంటర్ లైటింగ్ ను వెర్పాటు చెయ్యాలని అనేకసార్లు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నాలు రాస్తోరోకులు మహబూబాబాద్ పట్టణం మున్సిపాలిటినుండి జిల్లా కేద్రం అయినప్పటికి జిల్లా అధికారయంత్రాంగం ఇక్కడే ఉంటారు వినతిలూ ఇచ్చిన చేద్దాం చూద్దాం. అంటూ దాటావేస్తున్నారని అధికారులపై ఘాటుగా విమర్శించారు ప్రతి రోజు ఇతర మండలాలనుండి లక్షలదిగా ప్రజల రవాణా రాకపోకలు కొనసాగుతు ఉంటుంది అయినప్పటికీ పట్టణంలో సెంటర్ లైటింగ్ విధి దీపాలు లేకపోవడం విచారకరమని మండి పడ్డారు ఎప్పటికైనా అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు వెంటన్నే స్పందించి సెంటర్ లైటింగ్ తోపాటు 36వార్డుల్లో విధి దీపాలు వెర్పాటు చెయ్యకపోతే మున్సిపాలిటీ కార్యాలయన్ని దసలవారిగి ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి సిపిఎం పార్టీ పట్టణ ఏరియా కమిటీ కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య చాగంటి భాగ్యమ్మ కుమ్మరి కుంట్ల నాగన్న తోట శ్రీనివాస్ గౌని వెంకన్న ఎండి రజాక్ వంకుడోత్ రమాదేవి వీరనేని సుధాకర్ నూనె శ్రీనివాస్ రేఖ దేవేందర్ మట్టే నరేష్ బానోత్ బాబు తదితరులు పాల్గున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి..




రామగుండం ఆగస్టు 17, (నిజం న్యూస్) ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ కి వినతి పత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మేదరి సారయ్య తోకల రమేష్ మద్దెల శ్రీనివాస్.తేదీ:17.08.2025 నాడు,రామగుండం సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో..రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ రామగుండం నాయకులు మేదరి సారయ్య (సిఐటియు),తోకల రమేష్ (టి యు సి ఐ),మద్దెల శ్రీనివాస్(టి సి కె ఎస్) పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని,ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.20 నెలలు కావస్తున్న జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు.జీవో నెంబర్ 22 కు,గత ప్రభుత్వం గేజీట్ చేయకుండా.. వదిలేసిందన్నారు.ఈనెల 22న హైదరాబాదులోని ప్రజా భవన్ ముందు జరిగే కార్యక్రమంలో..కోల్బెల్ ఎమ్మెల్యేలు పాల్గొని మద్దతుగా మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, వేతనాల పెంపుకై తన వంతు కృషి చేస్తానని చేస్తున్నానని తెలియజేయడం పట్ల ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ వేతనాల పెంపుకై జరిగే పోరాటాలలో.. కార్మిక సంఘాలు కలిసి రావాలని కోరారు.సింగరేణి అధికారులుఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యంలో..సింగరేణి అధికారులు మాత్రం కాంట్రాక్ట్ కార్మికులు ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కి తరలిరావాలని, కార్మికులకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో.. తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




రామగుండం ఆగస్టు 17, (నిజం న్యూస్) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఆదివారం రోజున రామగుండం కార్పొరేషన్ చెందిన 111మంది కళ్యాణ లక్ష్మి,షాది ముబా రఖ్ లబ్ధిదారులకు రూ.1,11,12,876 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి, పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా చేయడమే నా లక్ష్యం.అంతర్గమ మండలంలో.. రెండు కోట్లతో మరియు పాలకుర్తి మండలంలో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తాం అని అన్నారు.రామగుండం శాసనసభ్యులు మాట్లాడుతూ,ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న.ప్రతి నిరుపేద కుటుంబాలను గుర్తించి,తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నాం.ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళు న్నాం.జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు.రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నాం. అదేవిధంగా,సింగరేణి 25 కోట్లతో నిధులతో సింగర్ అనే క్వార్టర్స్ ఏరియాలో రూట్స్ మరియు డ్రైనేజి వేస్తున్నాం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐటీ శాఖ, మంత్రివర్యులు బుద్ధుల శ్రీధర్ బాబు,సహకారంతో.. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా..చేస్తాను.ఈ కార్యక్రమంలో.. అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# అయినవిల్లి గణపతిని దర్శించుకున్న మోడరన్ కాలేజీ విద్యార్థులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..ఆగష్టు 17..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీకి చెందిన జెఈఈ, నీట్ సెక్షన్ విద్యార్థులు ఆదివారం అయినవిల్లి శ్రీ లక్ష్మీ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ... వినాయకుని ఆశీస్సులతో ఈ విద్యా సంవత్సరం తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ విజయ పరంపర ప్రతి విద్యా సంవత్సరం కొనసాగటం తమకు ఎంతో ప్రోత్సాహంగా నిలుస్తుందన్నారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ... తమ విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలతో పాటు పాటు ఆధ్యాత్మిక విలువలు కూడా తెలియజేసేలా పుణ్యక్షేత్రాల దర్శనానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం సమీపంలోని కొత్తలంకలో వలి బాబా ఆశ్రమాన్ని కూడా విద్యార్థులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో మోడరన్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలను పెంచి,అమ్ముకునే వ్యక్తిని అరెస్టు చేసిన ఎన్.టి.పి.సి పోలీసులు




రామగుండం ఆగస్టు 17, (నిజం న్యూస్) ఎన్.టి.పి.సి ఎస్సై టి.ఉదయ్ కిరణ్నీలం కార్తీక్ 33 సంవత్సరాలు అను వ్యక్తి మేడిపల్లి గ్రామంలోనీ,తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు నాటి,అవి పెరిగిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముకొని సొమ్ము చేసుకుందామనుకున్న వ్యక్తిని నిన్న టి.ఉదయ్ కిరణ్ ఎస్.ఐఎన్టిపిసి గ అరెస్ట్ చేసి,గౌరవ న్యాయస్థానంలో..హాజరు పరచగా,నిందితుడిని రిమాండ్ కు తరలించనైనది.

# జిల్లాలో విస్తారంగా వర్షాలు

కాకినాడ, ఆగస్ట్ 17 (నిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయి. జిల్లాలోని తొండంగి మండలం అత్యధికంగా 39.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యల్పంగా గండేపల్లి మండలంలో 10.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కాకినాడ అర్బన్ లో 23.2 మిల్లీమీటర్ల వర్షపాతం కాకినాడ గ్రామీణంలో 26.2 మిల్లీమీటర్ల వర్షముతో నమోదయింది. సరాసరిగా జిల్లా వ్యాప్తంగా 24.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని జిల్లా రెవెన్యూ అధికారి తెలియజేశారు.

**Revenue Rainguage rainfall report of Kakinada District**

(In mm)

| Sl. No | Mandal | 17-08-2025 upto 5.00 pm |
|---|---|---|
| 1 | Thondangi | 39.4 |
| 2 | Kotananduru | 36.8 |
| 3 | Tuni | 36.6 |
| 4 | Pithapuram | 36.2 |
| 5 | Yeleswaram | 26.6 |
| 6 | Kothapalle | 26.6 |
| 7 | Kakinada (Rural) | 26.2 |
| 8 | Samalkota | 25.4 |
| 9 | Prathipadu | 24.2 |
| 10 | Gollaprolu | 24.2 |
| 11 | Rowtulapudi | 24.2 |
| 12 | Thallarevu | 23.2 |
| 13 | Kakinada (Urban) | 23.2 |
| 14 | Kajuluru | 22.8 |
| 15 | Sankhavaram | 22.0 |
| 16 | Kirlampudi | 21.4 |
| 17 | Karapa | 21.2 |
| 18 | Peddapuram | 19.2 |
| 19 | Pedapudi | 17.2 |
| 20 | Jaggampeta | 14.2 |
| 21 | Gandepalle | 10.8 |
| | District Total | 521.6 |

# బస్సు షెల్టర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్




కాకినాడ, ఆగస్టు 17 (నిజం ప్రతినిధి):సామర్లకోటలో చలికి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు నిర్మించిన హైటెక్ బస్ షెల్టర్లను పెద్దాపురం నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు లు ప్రారంభించారు.సుమారు 6 లక్షల రూపాయలతో బస్ షెల్టర్ నిర్మించిరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బస్సు షెల్టర్ ను ఎమ్మెల్యే చిన్నరాజప్ప, డిసిసిబి చైర్మన్ బాబు ప్రారంభించగా,సిబిఎం సెంటర్ వద్ద బస్ షెల్టర్ ను సూరిబాబు రాజు ప్రారంభించారు. పట్టణ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. ఆగష్టు 17..నిజం చెపుతాం న్యూస్... శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీసీవై పార్టీ రామచంద్రపురం ఇన్చార్జ్ బర్ల శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణ యాదవ సంఘం పర్యవేక్షణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవుల వీధిలోనీ శ్రీకృష్ణాలయం లో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహంతో కూడిన పల్లకిని యాదవ బంధువులతో కలిసి శ్రీనివాస్ యాదవ్ శోభాయాత్రను ప్రారంభించారు. శ్రీకృష్ణుని భక్తుల భజన గీతాలతో రామచంద్రపురం పట్టణ వీధుల్లో ఊరేగింపు శోభాయమానంగా సాగింది. జై శ్రీకృష్ణ అంటూ భక్తితో నినాదాలు చేస్తూ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో యువత ,సంఘం పెద్దలు పాల్గొన్నారు. శ్రీ కృష్ణ యాదవ సంఘం కో ఆర్డినేటర్ అమజాల శ్రీనివాస్ యాదవ్ , నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస రావు పలువురు సంఘం పెద్దలు పాల్గొన్నారు. సర్వమానవళికి జగద్గురువు శ్రీకృష్ణ భగవానుని శ్రీ కృష్ణ జన్మాష్టమి ఇంత పెద్దఎత్తున జరగటం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రపంచానికి భగవత్ గీత లాంటి మహత్తర గ్రంధాన్ని అందజేసిన శ్రీకృష్ణుని జన్మదినం సమస్త లోకానికి పండుగ అని అభివర్ణించారు.

# యాదవ సంఘం నూతన మండల అధ్యక్షుడిని, ప్రధాన కార్యదర్శినీ సన్మానించిన జిల్లా అధ్యక్షుడు:



తంగళ్లపల్లి, ఆగస్టు 17,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లాకు విచ్చేస్తున్న అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించినటు వంటి రెజంగ్ల రాజ్ కలశ యాత్ర కి తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వాగతం పలికిన తంగళ్ళపల్లి మండలం యాదవ సంఘం నాయకులు. ఈ కలశ యాత్రలో ముఖ్య అతిథిగా వచ్చిన కన్వీనర్ మాజీ సైనికుల విభాగం జక్కుల శ్రీనివాస్ యాదవ్ కు పూలమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం నిన్నటి రోజు తంగళ్ళపల్లి మండలం యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన మాసం భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధం సంపత్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ హక్కుల గురించి ప్రతి ఒక్కరూ పాటుపడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు (ఎటి)యాదవ్, రాష్ట్ర నాయకుడు నవీన్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసరి బాలరాజు యాదవ్, జిల్లా కార్యదర్శి మిరాల శ్రీనివాస్ యాదవ్, మండల మాజీ యాదవ సంఘం అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్, జంగం శ్రీనివాస్ యాదవ్, నూనె హరీష్, వేల్పుల సాయి, ప్రసాద్ యాదవ్, కావటి మల్లేశం, జంగం సత్తయ్య, భోగి శ్రీనివాస్, నక్క సతీష్, సురేష్, బండ అంజయ్య, మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 17 (నిజం చెపుతాం) నేడు సీనియర్ పోలీసు అధికారి మధుకర్ స్వామి శ్రీమతి మాధురి దంపతుల కుమారుడు చి: రాహుల్ వివాహం చి:ల:సౌ: శ్రియతో సప్త కన్వెన్షన్ తూముకుంట,శామీర్ పేట్ లో వివాహం ఘనంగా జరిగింది.ఇట్టి వివాహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వది వివాహ శుభాకాంక్షలు తెలిపారు, వారితోపాటు వనపర్తి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ,బాల కొండయ్య,సురేష్ శెట్టి తదితరులు వధువరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అకాల వర్షాలకు కూలినా ఇల్లు

**- ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వవలసినదిగా బహుజన సమాజ్ పార్టీ డిమాండ్**



ఇల్లంతకుంట 17(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామంలో అకాల వర్షాల వల్ల బెజ్జంకి తిరుపతి ఇల్లు కూలిపోవడం జరిగినది కనుక కాంగ్రెస్ ప్రభుత్వం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థిక సహాయం చేసి ఆదుకోవలసినదిగా కోరుచున్నాము అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయించు కట్టించి ఇవ్వవలసినదిగా బహుజన సమాజ్ పార్టీ నుండి మానకొండూరు అసెంబ్లీ ఇన్చార్జ్ నిషాని రాజమల్లు కోరడమైనది గ్రామ అధికారి ఎంపీడీవో గాని కలెక్టర్ గాని చొరవ తీసుకొని అతి త్వరలో గృహ నిర్మాణము చేయించి ఇవ్వగలరని డిమాండ్ చేస్తున్నాం

# కేసీ ఆర్ కిట్ ల పంపిణీ



ఇల్లంతకుంట ఆగస్టు 17(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో కేసీఆర్ కిట్ లను తల్లీ బిడ్డలకు అందజేయడం జరిగింది.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్ మాట్లాడుతూ మాజీమంత్రి వర్యులు కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా రాష్ట)%శీ%లో ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్"గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కేసీఆర్ కిట్ల పంపిణీ చేయడం అభినందనీయ%శీ%.కేసీఆర్ కి మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి అని కేసీఆర్ కి మంచి పేరు వస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడంలేదు ఈ కార్యక్రమంలో తోటపెల్లి తిరుపతి,జెట్టి నాగరాజు,ఐరెడ్డి అఖిల్ రెడ్డి,జెట్టి నవీన్ పోరెడ్డి హరికాంత్ రెడ్డి నర్సింగోజు శ్రవణ్,యాగండ్ల ప్రశాంత్ ఎండ్రా వెంకటేష్,రామగిరి ప్రవీణ్ పాల్గొన్నరు.

# మీకో దండమండి...నా (పులస) పరువు తీయకండి

**- నేనసలు గోదావరిలోకి రాలేదనేది నమ్మండి**
**- పులస ఆవేదన ఆలకించండి**
**- ఏండీ... బావున్నారాండి.నేనూ పులస చేపనండి.గేపకం ఉన్నానాండి.**
**- ఏవమ్మా...ఏమయిపోయావు.ఈమధ్యనసులు ఆపడటం లేదు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 17:ఏమొత్తానండి...నన్నసులు రానిచ్చేలా చేత్తున్నారా మీరు.గోదారంతా ఇప్పుడెలా మారిపోతుంది.ప్లాస్టిక్ వ్యర్థాలు, ఊర్లో చెత్తా,పట్టన్నాలలో చెత్తంతా కాలువలు ద్వారా గోదాట్లోకో, సమద్రమలోకో వచ్చేత్తున్నాయి.వాటిని తప్పించుకుని రావడం నా వల్ల కావడంలేదు.వీటికి తోడు సముద్రంలో పెద్ద పెద్ద రిగ్గుల వల్ల వచ్చే ఆయిలు తెట్లు దుర్వసనలు దాటి గోదాట్లోకి రాలేకపోతున్నాను.నేను రాకపోయినా నా పేరు చెప్పుకుని పెద్ద ఏపారం సాగిపోతుంది. నేను రుచిగా లేనని తిట్టుకోవడం కూడా నాకు తెలుస్తోంది. ఎందుకు నా పరువు తీస్తారు. అనాదిగా వస్తున్న నా పేరు ప్రతిష్ఠలు దెబ్బతింటుంటే తట్టుకోలేక నా ఆవేదన చొప్పుకోవడానికి ఇలా మీ ముందుకొచ్చానండి.గోదావరిలో ఎర్రనీరు వస్తే నేను వచ్చేసినట్లేనని నా అభిమానులు అనుకోవడంలో తప్పులేదు.అయితే ప్రస్తుత పరిస్థితులలో నేను రాకపోయినప్పటికీ నా పేరుతో తెగ అమ్మకాలు సాగించేస్తున్నారు.పోను చేస్తే చాలు రూ.999 లకే ముంతలలో(స్టీల్ బాక్స్ లు)మీ ఇంటికి పంపించేస్తున్నారు.నా మీదున్న ప్రేమతో వాటిని కొనుక్కోవడం తీరా తిన్నాకా నా రుచి బాలేదని తిట్టుకొవడం ఎంత వరకు సబబో మీరే చెప్పండి.వాస్తవానికి సముద్రంలో ఉండే ఇలసకు నాకు ఆకారంలో పెద్ద తేడా ఉ ఒడదండి.కాకపోతే నేను గోదావరిలోకి వచ్చాకా రుచితో పాటు రంగు కూడా సిల్వర్ రంగులో తళతళలాడి పోతానండి.

**పులసంటే నీవేనా...నీ గురించి మానాన్న గారు,తాత గారు చాలా గొప్పగా చెబుతూ ఉ ంటారు. అసలు నీవు ఎక్కడ నుండి వస్తావు..? ఎందుకు వస్తావు..? నీకు అంత రుచి ఎందుకు వస్తాది..,? వంటి విషయాలు క్లియర్ గా చెప్పు**

చెబుతాను బాబూ...మీ లాంటి నేటి తరం కుర్రాళ్లు నా చరిత్ర తెలుసుకోవాలి. నేను సముద్రంలో ఉండే చేపను. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రాంతాల నుండి ఖండంతరాలు దాటి వేలమైళ్లు ప్రయాణం చేసి హిందూ మహాసముద్రం గుండా బంగాళాఖాతంలో కలిసే గోదావరి నదిలోకి చొరబడతానండి. అనేక జలచరాల దాడులు ఎదుర్కొని ఈ గోదావరి ప్రయాణం సాగుతుంది. ఉప్పు నీటిలో ఉండే నేను సంతానోత్పత్తికి నదుల్లోకి వస్తుంటాను. ఆ నదుల్లోకెల్లా ఈ గోదావరి నది అంటే నాకు ఎంతో ఇష్టం. ఎంతో శ్రేష్టమైన నీటితో పారే ఈ గోదారమ్మ చెంతకు చేరి గుడ్లు పొదగడం ద్వారా వరదల సీజన్లో ఎక్కడికక్కడ నేనే ఉండేదాన్ని.అందువల్ల సులువుగా అందరికీ దొరికే దానిని. ఈ సీజన్ వచ్చిందంటే జాలర్లకు ఓ పండగలా ఉండేది. ఇక భోజనం ప్రియులకు అంతులేని ఆనందం కలిగేది. మరి నీవు అడిగినట్లుగా అంత రుచి రావడానికి కారణాలు కూడా చెబుతాను విను. అది ఎలాగంటే ఉప్పు నీటిలో అంటే సముద్రంలో ఉన్నప్పుడు నాకు అంత రుచి ఉండదు. గౌతమి,వశిష్ట పాయలగుండా నిండు గోదావరిలో ఎదురీదుతూ ఉండటం వల్ల ఆ ఉప్పునీటి శాతం పోయి ఈ గోదారి నీరు కి ఎక్కడలేని రుచి ని సొంతం చేసుకుంటాను. ఎంత ఎక్కువ దూరం ఎదురీదితే అంత రుచి నాకు వస్తుంది. అంటే యానాం నుంచి గోదావరిలోకి ప్రవేశించే నేను ఆ తర్వాత కూళ్ల, కోటిపల్లి,కపిలేశ్వరం, ఆలమూరు, జొన్నాడ,రావులపాలెం,ఊబలంక,ఆత్రేయపురంఅలాగే బడుగువానిలంక, పొట్టిలంక మీదుగా ధవళేశ్వరం బ్యారేజి వరకు మాత్రమే వెళ్ళగలను. ఆ తర్వాత ఆ బ్యారేజి దాటుకుని వెళ్లే అవకాశం నాకు లేదు.ఈ బ్యారేజి కట్టక మునుపు పాపికొండలు మీదుగా భద్రాచలం రాములోరి గుడి వరకూ వెళ్లేదానిని.ఇప్పుడు ఆ అవకాశం లేదు. వశిష్ట,గౌతమి పాయలలో బ్యారేజీ దిగువున మాత్రమే నేను దొరుకుతాను. అంటే యానాం నుంచి ధవళేశ్వరం బ్యారేజి వరకు అలాగే నరసాపురం నుంచి ఈ ధవళేశ్వరం బ్యారేజి వరకు నా ప్రయాణం సాగుతుంది. ఎంత ఎక్కువ దూరం పయనిస్తే అంత రుచి ఉ



ఒడడం వల్ల రేటు కూడా ఎక్కడకిక్కడ మారుతూ ఉంటుంది. ఉదాహరణకు గతంలో కేజీ పులస యానాంలో రూ.రెండు వేలు ఉంటే రావులపాలెం వచ్చేసరికి రూ.మూడేలయ్యేది.ధవళేశ్వరం వచ్చేసరికి రూ.నాలుగేలు పలికేది. దీన్ని బట్టి నారుచి ఎలా పెరుగుతూ వస్తుందో అర్థమై ఉంటుంది.

**నిన్ను జాలర్లు వేలం వేస్తున్నట్లు టీవీ, పేపర్లు,సోషల్ మీడియాలలో వస్తున్నాయి కదా అవి నిజం కాదా...?**

నిజమేనండి... నేను వారానికి రెండు మూడు సార్లు దొరుకుతున్నట్లు దాన్ని వేలం వేస్తే పాతిక, ముప్ఫై వేల రూపాయలకు కొంటున్నట్లు వస్తున్నాయి.అయితే అదంతా జరిగేది కేవలం యానాంలో మాత్రమే. మరెక్కడా ఇటువంటి పులస పేరుతో వేలం వేసిన సందర్భాలు లేవు. ఈ ఏడాది యానాం దాటి నేను రాలేదు. యానాం అంటే గోదావరి, సముద్రం కలయిక ప్రాంతం. అంటే నేను అప్పుడే సముద్ర నుంచి గోదావరిలోకి ప్రవేశించే చోటు. అక్కడ నా రుచి అంతంతమాత్రమే ఉంటుంది. అయితే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గోదావరిలో ఎక్కడా నా జాడ చూసి ఉండరు. ఎందుకంటే ఈ ఏడాది ఆగస్టు మూడో వారం దొరబడినా గోదావరి నీటి ప్రవాహం ఎలా ఉందో చూశారా... ఎక్కడికక్కడ ఇసుక తిన్నెలు కనిపిస్తున్నాయి. జూలై, ఆగష్టు నెలలలో ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రోజుకు అదమపక్షం 10 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసి వారు. ఆ నీటి గుండా నేను ఈ గోదావరిలోకి వచ్చేదాన్ని. కాని ఈ ఏడాది రోజుకు లక్ష క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తున్నారు.ఎగువ ప్రాంతాల్లో తగినంత వర్షాలు లేని కారణంగా ఈ ఏడాది గోదాట్లో నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోయింది. మరి మిగిలిన చేపల మాదిరిగా నేను ఇలా తక్కువ నీటిలో ఎదురీదురుతూ రాలేను. మహాసముద్రంలో జీవించే దానిని. ఇలా సన్నటి నీటిపాయల్లో చొరపడలేను. అందుకనే నేను జాలర్ల వలలకు, భోజన ప్రియుల నోటికి చిక్కడం లేదు. దీంతో ఒడిస్సా ప్రాంతం నుంచి సముద్రంలో దొరికే ఇలసలను గోదారి ప్రాంతానికి తీసుకొచ్చి పులసలాగా అమ్మేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ ఇలసలను తింటూ సరిపెట్టుకోవాల్సి వస్తుంది.తప్పు లేదు. కాకపోతే రుచి బాగోలేదని నన్ను తిట్టుకోవడమే బాధ కలుగుతుంది. అందుకే నా ఆవేదన చెప్పుకోవడానికి ఇలా మీ ముందుకు వచ్చానండి.ఇక ఉ ంటానండి. ఇప్పటికే చాలా చెప్పానండి.నా గురించి కొంచెం గొప్పగా చెప్పుకున్నాని మీరు పుసుక్కున ఫీలవ్వకండి.నా గురించి మీకు తెలియవలసిన విషయాలు చాలా ఉ న్నాయండి.అవన్నీ ఈ క్రిందున్న విలేకరి గారు వివరంగా మీకు మరోసారి చెబుతారండి. ఆయన ఏమి చెప్తారనే కదా మీ డౌటనుమానం... నాలో ఆడ(సెన),మగ(గొడ్డు) రకాలు ఉ ంటాయని,దేని రుచి దానికుంటుందని, "పుస్తులు అమ్మైనా పులస తినాలి" అనే నానుడు ఎలా వచ్చిందని, అసలు నన్ను ఎలా వండాలని, ఎవరు వండాలని, ఒకప్పుడు నా ఖ్యాతి దేశప్తంగా ఏరకంగా ఉండేదని, నన్ను ఎవరెవరు ఇష్టపడే వారిని వంటి ఇషయాలు ఆయన రాతల్లో చూడండి. ఆయ్...దండాలండి మరి. నేను కష్టపడి రాసిన ఈ పోస్ట్ లో నా పేరు తొలగించి షేర్ చేసే వారికి పులస వాసన కూడా దక్కకూడదని శపిస్తున్నాను..

# సారంపల్లిలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి

తంగళ్లపల్లి, ఆగస్టు 13, (నింజం చెపుతాం) ప్రజారోగ్య పరిరక్షనే కాంగ్రెస్ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం: యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేలా రాజు,నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా మారిందని పేర్కొన్న నాయకులు కార్పొరేట్ స్థాయి వైద్యం చేయుంచుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని తెలిపిన నేతలుసారంపల్లి గ్రామంలో వంగరి సుమలత, శ్రీనివాస్ కి రూ.32,500 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామశాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాములు గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేసిన నాయకులు, చెక్కు మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు టోనీ లకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు, ఈ కార్యక్రమంలో మానవ హక్కుల యువజన విభాగం



జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, కోల గంగారామ్, కునవేని వినోద్, గుగ్గిళ్ళ అభిషేక్, సాయిరాం, మహేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయకళాశాల భూములను పరిశీలించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 17 నిజం చెపుతా న్యూస్ వ్యవసాయ కళాశాల నిర్మాణానికి పాలకీడు మండలం,గుండ్లపహాడ్ పరిధిలోని ప్రభుత్వ భూమి హుజూర్నగర్ మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నంబర్ 1041 ప్రభుత్వ భూములు అనువుగా ఉంటాయని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గం లో ప్రభుత్వ వ్యవసాయ కళశాల నిర్మాణాని కై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులతో కలిసి పాలకీడు మండలం గుండ్లపహాడ్ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములని, హుజూర్నగర్ రెవిన్యూ పరిధిలోని 1041 ప్రభుత్వ భూములని పరిశీలించారు ఈ భూములకి రోడ్డు కనెక్టివిటీ ఉందని,సాగు చేయుటకి భూములు అనువుగా ఉన్నాయని నాగార్జున సాగర్ ఎడుమకాల్వ ద్వారా సాగు నీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులకు వివరించారు ఈ




కార్యక్రమం లో ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జానయ్య, డీన్ ఝాన్సీ రాణి, డి ఎస్ ఎ వేణు గోపాల్ రెడ్డి,లింగయ్య,జిల్లా ఎస్పి కే నరసింహ,ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్లు కమలాకర్,నాగార్జున రెడ్డి, ఎ ఓ కళ్యాణ చక్రవర్తి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్థానిక పోరు పై యువత నజర్

**- కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, నుంచి పోటీ చేసినందుకు ప్రయత్నం**
**- కొన్ని నెలలుగా గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహణ**
**- ఎన్నికలకు అవసరమైన అర్థ, అంగ బలం, సిద్ధం చేసుకుంటున్న నేతలు**
**- సీనియర్లతో పోటీపడుతూ ప్రయత్నాలు**

నాగారం ఆగస్టు 17. నిజం చెపుతాం...త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రయత్నాలు చేస్తున్నారు.




ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ, నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వివిధ పార్టీల నుండి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా ఒరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను, సీనియర్ నేతలను, కలుస్తూ పోటీకి సిద్ధమవుతున్నారు

# తెలంగాణ రాష్ట్రం తరపున ప్రో కబడ్డీ కి ఎంపిక.

**- సంకబుడ్డి అనిల్ యాదవ్.**

నేరేడుచర్ల, ఆగష్టు 17/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంనకు చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కు చిన్నప్పటి నుంచి కబడ్డీ మీద ఆసక్తి ఉండడంతో కబడ్డీ క్రీడలో చురుగ్గా పాల్గొనేవాడు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబం అయినటువంటి సంకబుడ్డి పద్మ మరియు గోపి యాదవ్ లకు జన్మించాడు. నిరుపేద కుటుంబం అయినప్పటికీ కుమారుడి కి కబడ్డీ మీదున్న ఆసక్తి తెలుసుకొని తల్లిదండ్రులు ప్రోత్సహించారు. అనిల్ యాదవ్ చిన్న చిన్న టోర్నమెంట్ ఆడుతున్న సమయంలో తన ప్రతిభను గుర్తించి తెలంగాణ బోర్డ్ తనను తెలంగాణ స్టేట్ తరపున ఆడించడం జరిగింది. ఇలా స్నేహితులు మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనిల్ యాదవ్ ఈరోజు యువ తెలంగాణ ప్రో కబడ్డీ కి ఎంపిక ఇవ్వడం జరిగింది. ఇలా ఎంపికవ్వడం పై తల్లిదండ్రులు, స్నేహితులు మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలానే అనిల్ యాదవ్ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము అని ఒక ప్రకటనలో తెలిపారు




# ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండగ

గరిడేపల్లి ఆగష్టు 17 (నిజం చెపుతాం)గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామంలో ఆదివారం రోజు ముత్యాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తితో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలు పట్టు వస్త్రాలు చెల్లించి మొక్కులు సమర్పించారు. సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.



# మామిడిపల్లి నివాసి మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న కన్వీనర్ గా నియామకం

నాగారం ఆగష్టు 17. నిజం చెపుతాం సూర్యాపేట జిల్లానాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని అందించింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇచ్చిన ఈ అరుదైన గౌరవాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా పూర్తి చేస్తానని తెలిపారు. తన ఎన్నికక సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ప్రత్యేక సాగుకు అరుదైన గౌరవం

పాలక వీడు ఆగస్టు 17 నిజం చెబుతా%శీ% న్యూస్ పాలకవీడు మండలం బెట్టగూడెం గ్రామానికి చెందిన కందుకూరి నాగిరెడ్డి హైదరాబాదులో లార్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ప్రొఫెసర్ గా ఉద్యోగం చేస్తూ గత ఇరువది సంవత్సరాలుగా తనకున్న 9 ఎకరాల పొలంలో వస ని సాగు చేస్తూ, వస నర్సరీ, సాగు మరియు నూర్పిడి విషయాలలో కొత్త పద్ధతులను కనుక్కున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వస సాగు చేసే రైతులకు సలహాలు,సూచనలు, అవగాహన కల్పిస్తూ పేరు తెచ్చుకున్నారు. నాగిరెడ్డి సేవలను గుర్తించిన జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆర్సిఎఫ్సిఎస్ సిఫారసు తో కేంద్ర ఆయుష్ విభాగం నుంచి డిల్లీ ఎర్రకోటలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనవలసిందిగా అరుదైన అవకాశం దక్కింది. నాగిరెడ్డి దంపతులు ఇద్దరికీ డిల్లీలో నాలుగు రోజుల పాటు వసతి సౌకర్యం కల్పించారు.



# మియాపూర్ డివిజన్ నాడిగడ్డ తాండాలో తీజ్ ఉత్సవంలో పాల్గొన్ మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, ఆగస్టు 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని నాడిగడ్డ తాండాలో ఘనంగా తీజ్ ఉత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గోపాల్ నాయక్, తిరుపతి నాయక్ మరియు వారి కమిటీ టీం ప్రత్యేకంగా ఆహ్వానించగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఈ ఉత్సవంలో పాల్గొన్నాను. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గం మొత్తం డివిజన్ నాయకులతో కలిసి, ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్‌గా నిర్వహించబడింది తీజ్ ఉత్సవ సందర్భంగా సాంప్రదాయ నృత్యాలు, సంగీతం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు మరియు యువజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవం ద్వారా సామాజిక ఐక్యత మరియు సాంస్కృతిక వైభవం మరింత ప్రకాశవంతమయ్యాయి. మీ, మారబోయిన రవి యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శేర్లింగంపల్లి నియోజకవర్గం.



# ఘనంగా గౌలిదొడ్డి ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు..

శేరిలింగంపల్లి,ఆగస్టు 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలో ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో సేవా భారతి భాగ్యనగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్న పిల్లల ఆటపాటలతో ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బాసర త్రిబుల్ ఐటీ రిటైర్డ్ వైస్ చైర్మన్. ప్రొఫెసర్ రాజ్ కుమార్, సేవా భారతి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ వాసు ఊసుల మూర్తి . గోల్కొండ బాగ్ సంఘచలక్ కర్త శ్రీ కొండ శ్రీకాంత్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నాయకులు సంఘ సేవకులు చింతల్ రాజన్న, జెరిపెటీ ఈశ్వర్, బిక్షపతి. నర్సింగ్ రావు. ముద్దంగుల తిరుపతి. ముద్దంగుల గిరి, ఓం ప్రకాష్ , అరవింద్, దాత్రిక శ్రీనివాస్, డాక్టర్ నాగరాజు, మురళీధర్ రావు,



హరి శంకర్ యాదవ్, విజయ రెడ్డి, గుంజ నాగేష్ , మంజుల హనుమంతు, వల్లపు గోవింద్,జరిపేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టలో ఫుడ్ కమిషన్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే

మాడ్గుల ఆగస్టు 17 (నిజం చెపుతాం):మండల పరిధిలోని కలకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు,ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి ని శాల్వాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి కృష్ణారెడ్డి, అంబల్ల జంగయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ



ఐజాక్,బాల్ రాజ్, సైదులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రకాలుగా అండగా ఉంటాం

**- నీట మునిగిన కాలనీ ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణి**
**- మెడికల్ క్యాంపు ఏర్పాటు**
**- అన్ని రకాలుగా అండగా ఉంటాం నాయకులు**

తలమడుగు ఆగస్టు 17 ( నిజం చెపుతాం ప్రతినిధి ): భారీ వర్షం వల్ల అతలాకుతలం అయినా మండల కేంద్రం లోని చర్చి కాలనీ వాసులకు పలువురు అండగా నిలిచారు అన్నదానం టిఫిన్స్ ను గ్రామస్తులు పిడుగు అభిరామ్ రెడ్డి కాటిపెల్లి ఆనంద్ రెడ్డి ఏర్పాట్లు చేశారు రైతు వేదిక లో ఆశ్రయం పొందుతున్న బాధితులను అధికారులు నాయకులు పరామర్శించారు నిత్యావసర వస్తువులను రెవిన్యూ అధికారులు పంపిణి చెయ్యగా కాలనీ ప్రజలకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు అధికారులు మండల మాజీ జడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి బొల్లారపు బాబన్న ఇళ్లను పరిశీలించారు నష్టపోయిన ప్రజలను అన్ని రకాలుగా ప్రభుత్వం తరపున ఆదుకుంటాం



అని అవసరం అయినా కుటుంబాలకు ఇళ్లను నిర్మించడం జరుగుతుంది అని అదే విధంగా ముంపు కు కారణం అయినా రోడ్డు దగ్గర కల్వర్ట్ నిర్మిస్తామని తెలిపారు ఎమర్వో రాజ్ మోహన్ డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్ పంచాయతీ సెక్రటరీ గజానంద్ నాయకులు పద్మకర్ రెడ్డి వెంకట్ యాదవ్ సునీత రెడ్డి జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్ వైద్య అధికారులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమ నాయక్..**

మాడ్గుల ఆగస్టు 17 (నిజం చెపుతాం): మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలే మొగులయ్య వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు.ఈ విషయం ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ హనుమ నాయక్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన ట్రస్ట్ ద్వారా 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని,50 కేజీల బియ్యాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి హనుమ నాయక్ మృతుని కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో పోలే వెంకటయ్య,కిన్నెర



మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ కు వేముల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు

కేశంపేట ఆగస్టు 17 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో 24 గంటల కరెంటు రావడం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా తీరని కరెంటు సమస్యను తీర్చారు,వేముల నర్వ గ్రామపంచాయతీలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం ఇప్పటి నుండి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా ఉంటుందని విద్యుత్ అధికారులు తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం , షాద్ నగర్ ఏడి ,కేశం పేట్ ఏఈ , గ్రామ పంచాయతీ లైన్ మెన్ కి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# అవని స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించిన శ్రీమతి శిరీష సత్తూరు

శేర్లింగంపల్లి ఆగస్టు 17 ఆదివారం ( నిజం చెపుతా%శీ% న్యూస్ )బీరంగూడ షాపింగ్ మాల్ లిఫ్ట్ లో గాయపడి చికిత్స పొందుతున్న 124 డివిజన్ ఆల్విన్ కాలనీ ఎన్టీఆర్ నగర్ లో నివసిస్తున్న జబీన్ కుటుంబ సభ్యులకు అవనీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి శిరీష సత్తూర్ వారి హాస్పిటల్ ఖర్చులకు 5000 రూపాయలు యశ్వంత్ గారి ద్వారా విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శిరీష సత్తుర్ జబీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, ప్రశాంత్, సురేంద్ర, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# అందాకారంలో కామన్ పల్లి గ్రామ పంచాయతీ ! చోద్యం చూస్తున్న అధికారులు

జన్నారం,ఆగస్టు 17,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల్ కామన్ పల్లి గ్రామంలోని చాలా వాడలలో గత వారం రోజుల నుండి కరెంట్ బల్బులు వెలగడం లేదు.అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఎన్నిసార్లు అడిగిన గ్రామపంచాయతీ లో డబ్బులు లేవు అని ఒకటే సమాధానం ఇస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించింది బల్బులు వేయించకుంటే సంబంధిత అధికారులపైన కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు తెలిపారు.వినాయక చవితి సమీపిస్తున్నందున ఇప్పటికైనా అధికారులు స్పందించి బల్బులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# జన్నారంలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్**

జన్నారం,ఆగస్టు17,(నిజం చెపుతాం న్యూస్) కుల మతాలకతీతంగా అందరి పండుగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం బంజారా సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ సంబరాల్లో వారు పాల్గొన్నారు. బంజారాలు భక్తి శ్రద్ధలతో తీజ్ పండుగ ను జరుపుకుంటారని అన్నారు.భూక్య జాన్సన్ నాయక్ ని బంజారాలు సన్మానించారు.తమ సంప్రాదాయం ప్రకారం ప్రత్యేక బుట్టల్లో గోదుమలను వేసి నిత్యం ఉదయం,సాయంత్రం నీళ్లు పోస్తారు.ఆ బుట్టలను బతుకమ్మలుగా భావించి నిత్యం ఆటపాటలతో పూజలు చేస్తారు.తొమ్మిదో రోజు మహిళలు మొలకెత్తిన ఆ బుట్టలను నెత్తిన పెట్టుకొని సంప్రాదాయ బద్ధంగా నృ త్యాలు చేస్తూ ఆటపాటలతో చెరువులు కుంటలకు వెళ్లి



బుట్టలను నిమజ్జనం చేస్తారు. తీజ్ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన బంజారాలు అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో బంజారా మహిళలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణి

తలమడుగు ఆగస్టు 17 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా తలమడుగు మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి చర్చి కాలనీకి సంబంధించిన 25 కుటుంబాలు కట్టుబాట్టలతో మిగిలారు ఈ విషయం తెలుసుకున్న బారస యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి మరియు పిడుగు సంజీవరెడ్డి తమ వంతు సహాయం గా 25వేల రూపాయల వంట సామాగ్రిని మానవత దృక్పథం తో అందియడం జరిగింది ఈ కార్యక్రమం లో అసం రవి సునీత రెడ్డి గంగన్న శ్రీకాంత్ హారికంత్ పలువురు పాల్గొన్నారు



# సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 18 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. అదివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కీలకమైన కేసుల చేధనలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందన్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ భాస్కర్ ఎస్ .ఐ చిరంజీవి విచ్చేశారు కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ,రమణయ్య,జాల శ్రీను ప్రతాప్



రెడ్డి,బకారం లక్ష్మణ్, లుకాస్,సల్ల ప్రభాకర్ రెడ్డి,దేవి రెడ్డి, బాసి రెడ్డి,నర్సీ రెడ్డి,తిరుమల్ రెడ్డి, నారాయణ రావు,హరీష్,నంగి శ్రీను , నరేష్,భాష,యాదగిరి,హరి,సత్తి రెడ్డి, రంగా రెడ్డి రామ్ రెడ్డి, మాధవరావు, జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 18 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నృత్య దీక్షలయ గురువు లక్ష్మి శంకర్ సౌదీ నుండి ఆన్లైన్ లో నేర్చుకున శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, గీత రసికే, జతిస్వరం, సతులలా, రామాయణ శబ్దం, కొలువైతివా రంగ సాయి మొదలైన అంశాలను వేదం, గాయత్రీ, శ్రీ వాణి, వెంకట్ దీక్షితులు, యశస్వినీ, తన్వి, పూర్వి, అవంతిక , కీర్తన లు ప్రదర్శించి మెప్పించారు.



# మానవత్వం చాటుకున్న ప్రముఖ సామాజిక సేవకర్త డి. ఓం ప్రకాష్

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి ఆగస్టు 17 (నిజం చెపుతాం). నారాయణ ఖేడ్ నియోజకవర్గం హైదరాబాద్ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన అస్రా బేగం డెంగ్యూ వ్యాధితో ప్లేట్లెట్స్ ఓ నెగిటివ్ ప్లేట్లెట్స్ పడిపోవడం వలన ఓం ప్రకాష్ గారి తెలియజేయడం జరిగింది. మానవ ద్రుక్ పాతంతో ప్రముఖ సామాజిక సేవకర్త,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి. ఓం ప్రకాష్ గారు వర్షానికి సైతం లెక్క చేయకుండా నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ నగరానికి వెళ్లి తన అరుదైన ఓ నెగిటివ్ గ్రూప్ ప్లేట్లెట్స్ ను అందియడం జరిగింది ఓం ప్రకాష్ గారు చేసే సేవల గురించి నారాయణఖేడ్ ప్రాంతం మే కాకుండా సంగారెడ్డి జిల్లా వాసులు ఓం ప్రకాష్ గారిని



అభినందిస్తున్నారు నారాయణఖేడ్ ప్రాంతంలో సేవా అనగానే గుర్తుకొచ్చే మొదటి వ్యక్తి డి ఓం ప్రకాష్ గారు అని ప్రజల యొక్క నానుడి

# బోనాల పండుగలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 18 ( నిజం చెపుతాం )కుషాయిగూడ కోర్టు వద్ద జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంపత్, కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో 125 గ్రాముల గంజాయి పట్టివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 ( నిజం చెపుతాం ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోరేబాన్ సంజీవ్ %ం/శీ% లక్ష్మప్ప వయస్సు 23 సం.లు, డెలివరీ బాయ్, కర్ణాటక రాష్ట్రం, గుర్మిట్కల్ కు చెందిన వ్యక్తి పులిమామిడి గ్రామానికి చెందిన చెట్టు కింది అరవింద్ కుమార్ తండ్రి హనుమంతు, వయస్సు 22 సం.లు అనే వ్యక్తికి ఉట్కూరు శివారులోని అయ్యప్ప స్వామి టెంపుల్ వెనక భాగంలోని గల వెంచర్ లో గంజాయి అమ్ముతుండగా పక్క సమాచారంతో ఉట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఉట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాంటి వ్యసనాల బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ ఎవరైనా అమ్మిన, సేవించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం



కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. యువత చెడు మార్గాల బారిన పడకుండా బాగా చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ కోరారు.

# రైల్వే స్టేషన్ మంజూరు చేయాలిమాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి

భద్రాచలం ఆగస్టు 17( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎంపీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం డేగల వంశి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడుతూ గతంలో బలరాం నాయక్ గెలిస్తే భద్రాచనానికి రైల్వేస్టేషన్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు మరి దానిమీద ఎటువంటి సన్నాహాలు చేయట్లేదని ఎంపీగా గెలిచిన బలరాం నాయక్ గత రెండు మూడు నెలలుగా భద్రాచలం వైపు కూడా చూస్తానికి ఇష్టపడట్లేదు వాగ్దానాలకే పరిమితమయ్యారని ఆయన అన్నారు.గత ఎంపీలు కూడా గెలిచిన భద్రాచలానికి రైల్వే స్టేషన్ నియమించి భద్రాచలం అభివృద్ధి చేస్తాను అంటున్నారు కానీ అభివృద్ధి చేయట్లేదని ఆయన ఆవేదన చెందారు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు కలిసి భద్రాచలానికి రైల్వే స్టేషన్ వచ్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజు ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో నాని బర్ల



రామకృష్ణ కుశల శ్యాము చీకటి దశమ్ బాబు వెంకటేశ్వర్లు శీను నాని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**- సౌత్ స్వరూప్ నగర్ లో రూ.కోటి 53లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 18 (నిజం చెపుతాం)ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు సౌత్ స్వరూప్ నగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజిత పరమేశ్వర్ రెడ్డి రూ.కోటి 53లక్షల నిధులను మంజూరు చేయించారు 96 లక్షల తో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో ని వరదను ఇరిగేషన్ నాలా వైపు పంపేందుకు కాలనీ లోని వరద సమస్య పరిష్కరించేందుకు అతిత్వరలోనే పనులు చేపట్టనున్నట్లుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ ఈ రాజ్ కుమార్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి



రమణయ్య,జాల శ్రీను ప్రతాప్ రెడ్డి, బకారం లక్ష్మణ్,లుకాస్,సల్ల ప్రభాకర్ రెడ్డి,దేవి రెడ్డి,బాసి రెడ్డి,నర్సీ రెడ్డి, తిరుమల్ రెడ్డి,నారాయణ రావు, హరీష్,నంగి శ్రీను నరేష్, భాష, యాదగిరి,హరి,సత్తి రెడ్డి,రంగా రెడ్డి రామ్ రెడ్డి,మాధవరావు,జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో నేత్ర శిబిరం..

చర్ల ఆగస్టు 17 (నిజం చెపుతాం) అటవీ ప్రాంతీయ గిరిజనులకు రోగాల బారి నుండి కాపాడటమే మా ధ్యేయమని. సిఆర్పిఎఫ్ సిజి సెక్టార్ ఐ జి రాకేష్ అగర్వాల్ రేంజ్ కొంట డిఐజి రాజేష్ పాండే నేతృత్వంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ద్వారా నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి కొరగట్ట. దామారం కంచాల్ గ్రామాల నుండి శిబిరానికి తరలివచ్చారు వీరికి పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు గత నెల 27వ తేదీన 14 మందికి కంట శుక్లం శాస్త్ర చికిత్స కోసం బీజాపూర్ సీఎంఓకు తరలించారు ఆగస్టు 12వ తేదీన శాస్త్ర చికిత్స చేసి కంటి ఆపరేషన్ చేశారు ఆపరేషన్ విజయ వంతంగా ముగిసి మళ్లీ ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని సిఆర్పిఎఫ్ సిజి సెక్టార్ ఐజి రాకేష్ అగర్వాల్ రేంజ్ కుంట డిఐజి రాజేష్ పాండే అన్నారు




రోగులకు లాజిస్టిక్ ఏర్పాట్ల తో పాటు సహాయం. కళ్లద్దాలను సిఆర్పి.ఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు

# టిఆర్ఎస్ (డి) తెలంగాణలో ప్రత్యామ్నాయ పార్టీ

**- టిఆర్ఎస్(డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం ఆగస్టు 17 (నిజం చెపుతాం న్యూస్ ( భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రత్యామ్నాయ పార్టీగా తెలంగాణలో దూసుకుపోతుందని వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. రాజకీయ పార్టీ అంటే ప్రజల మనోభావాలకు దగ్గరగా ఉండాలని, ప్రజల ఆశలను ఆశయాలను, ఆకాంక్షలను తీర్చే విధంగా పార్టీ మేనిఫెస్టో ఉండాలని, ఎన్నో ఆలోచనలతో, భవిష్యత్తు తరాల జీవనరేఖగా పార్టీ ముందుకు పోతుందని, మహిళలను, యువతను, మేధావులను, ఉద్యమకారులను, రైతులను, వికలాంగులను, సకల జనులను ప్రోత్సహించే విధంగా పార్టీ ముందుకు పోతుందని తెలియజేశారు. టిఆర్ఎస్( డి) అంటే తెలంగాణ ప్రజలను నమ్మకం. తెలంగాణ ప్రజల సెంటిమెంట్. తెలంగాణ ప్రజల ఆశయం ఆలోచన. తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన దిశగా టిఆర్ఎస్ (డి) తెలంగాణలో ప్రత్యామ్నాయ పార్టీగా ఆదివారం అవతరించినదని పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. బీసీ, ఎస్సీ



ఎస్టీ, మైనారిటీలను ప్రోత్సహించే విధంగా టిఆర్ఎస్ పార్టీ ముందుకు పోతుందని భవిష్యత్తు తరాల తెలంగాణకు దిక్సూచిగా పనిచేస్తుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలంగాణ 33 జిల్లాల నుండి మేధావులు విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్ర నాయకులు పార్టీలో చేరబోతున్నట్లుగా తెలియజేశారు.

# బోనమెత్తిన బోనకల్ మహిళలు

**- ప్రజలందరినీ సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ ప్రత్యేక పూజలు**

బోనకల్ ఆగస్టు 16 నిజం చెపుతాం శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. గ్రామల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. బోనకల్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో భక్తి శ్రద్ధ లతో బొడ్రాయి దేవత, తిరుపతమ్మ తల్లి, శ్రీ కృష్ణ భగవాన్ ను దర్శిస్తూ ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు.అనంతరం పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఉదయం అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. బీపీ నాయక్ తనయ ఇషిక



పరమేశ్వరన్ బోనమెత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు శుభకార్యలలో పాల్గొని ఆశీర్వచనాలు అందించిన మంత్రి పొంగులేటి

**- పట్టు వస్త్రాలు కానుకగా౨% ఆశీస్సులు ఆప్యాయతగా**

పాలేరు, ఆగస్టు 17 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లాలో ఆదివారం పండుగ వాతావరణం తలపించింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరుస శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఆదిత్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం, గంగమ్మతల్లి ఆలయంలో బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసిపోయారు. అనంతరం మల్లేపల్లిలోని బీఆర్కే ఫంక్షన్ హాల్లో పురం ఉపేందర్ కుమారుని వివాహం, నేలకొండపల్లి ఏఎంసీ మార్కెట్ యార్డులో చిలకల రాములు కుమారుని వివాహం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లకు హాజరై ఆశీర్వచనాలు అందించారు.వెంకటగిరిక్రాస్ రోడ్లోని శ్రీహర్ష కన్వెన్షన్, నాయుడుపేట పీవీఆర్ గార్డెన్స్, రెడ్డిపల్లి ఏఆర్ గార్డెన్స్, సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లలో జరిగిన వివాహ వేడుకల్లో పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.ఖమ్మం




నగరంలోని రామన్నపేట, ఉషాహరి కన్వెన్షన్, సిటీ సెంట్రల్ కన్వెన్షన్, ఎస్ఆర్ కన్వెన్షన్, పుట్టకోటతో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్నారు.

# బోనమెత్తిన మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ




ముత్యాలమ్మ కు బోనాలు సమర్పించిన చేబ్రోలు దంపతులు. బోనకల్ ఆగస్టు 16 నిజం చెపుతాం శ్రావణమాసం సందర్భంగా రావినూతల స్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు ,వారి సతీమణి మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ, గ్రామ పెద్దలు ప్రజలందరితో కలిసి బోనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేబ్రోలు రమ బొనమెత్తి,వారి కుటుంబ సభ్యులు తో కలిసి బోనాలు ఎత్తుకుని డప్పు వాయిద్యాలతో,నృత్యాలుతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడి, పంటలతో, ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని, కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చేబ్రోలు బాబురావు, ప్రజలు, మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పోలీస్ కంట్రోల్ రూమ్ అవుట్ పోస్ట్ గదికి లింగం కృష్ణయ్య ఫర్నిచర్ ఏర్పాటు



ఉరుకొండ మండల్ ఆగస్టు 17 నిజం చెప్పుతాం ఉర్కొండ : మండల పరిధిలోని ఊరుకోండపేట పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద భద్రత కొరకై నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ గదికి పోలీస్ అవుట్ పోస్ట్ కల్వకుర్తి సీఐ నాగార్జున సూచనల మేరకు, స్థానిక ఎస్సై కృష్ణదేవ సలహాలతో,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద పోలీస్ కంట్రోల్ ఋమ్ కి సుమారుగా 15,000 వేల రూపాయలతో గ్రామానికి చెందిన లింగం కృష్ణయ్య ఫర్నిచర్ ను పోలీస్ సిబ్బందికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ అభివృద్ధికి , దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీకృష్ణుని వేషాధారణలో మూడు నెలల కెనడా పాప ఆద్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 17( నిజం చెపుతాం )డివిజన్ నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి తమ్ముడు ప్రతాపరెడ్డి మనుమరాలు ఆద్య శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణుని వేషాధరణలో అందరినీ ఆనంద పరిచింది ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలకు బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు

# పోలవరం బ్యాక్‌వాటర్‌తో భద్రాచలానికి ముప్పు

**- పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రనిదే.**

**- పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం ఇవ్వాలి.**

**- మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు.**

**- పత్రికా సమావేశంలో రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్.**




భద్రాచలం ఆగస్టు 17 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా:పోలవరం ప్రాజెక్ట్ కారణంగా గోదావరి నదీ ప్రవాహం వెనక్కి రావటం వల్ల భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే ఈ వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం కాపర్ డ్యాం వల్ల ప్రజలు ఇప్పటికే గృహ నష్టాలు, జీవనోపాధి తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తిరుగులేని నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు.పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే.పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు.ఈ ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి. కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యత నుంచి తప్పించుకోవడం కేంద్రానికి సాధ్యం కాదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తుచేశారు. ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం పరిహారం చెల్లింపులు రక్షణ గోడల నిర్మాణం అన్నీ కేంద్రం తీసుకోవాల్సిన చర్యలని బ్రిటాస్ స్పష్టం చేశారు.పరిపాలనా సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలానికి ఇవ్వాలి.భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఇప్పటికీ వేరే మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనేఆధారపడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే 5 సెకండ్లలో ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపవచ్చని అన్నారు.అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన గట్టిగా కోరారు.స్వాతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ను పోగడడం ప్రధాని బాధ్యత రాహిత్యం.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు రైతు కూలీలు విద్యార్థులు మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారు. అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. అలాంటి సందర్భంలో కేవలం ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన ఆర్.ఎస్.ఎస్.ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు.భారత అమెరికా వాణిజ్య సంబంధాలపై మాట్లాడిన బ్రిటాస్ ప్రధాని మోడీపై ఎద్దేవా చేశారు. మోడీ ట్రంప్‌తో స్నేహం పెంచుకున్నానని చెబితే ఆ స్నేహం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడకపోతే దాని అర్థం ఏమిటి ఇప్పటికీ అమెరికా భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు వేస్తోంది. రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నాయి. నిజమైన స్నేహం ఉంటే ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. కానీ మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని అది ప్రజలకు లాభం చేకూరలేదని స్పష్టమవుతోంది అని బ్రిటాస్ వ్యాఖ్యానించారు.పోలవరం బ్యాక్ వాటర్ నుంచి భద్రాచలం రక్షణ, పునరావాస సమస్య, గ్రామాల విలీనం, స్వాతంత్ర దినోత్సవం బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు ఇలా పలు అంశాలపై జాన్ బ్రిటాస్ సమగ్రంగా స్పందించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుంది. అందువల్ల కేంద్రం బాధ్యతగా ముందుకు రావాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎం.బి నర్సారెడ్డి పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ కృష్ణ బండారు శరత్ బాబు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# మంగాపురం తండా బిఆర్ఎస్ పార్టీకి 30 కుటుంబాలు రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరిక**





పాలేరు, ఆగస్టు 17 ( నిజం చెపుతాం న్యూస్ ) ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పని తీరుని చూసి నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నేపూసల సీతారాములు,మరియు మాజీ ఏఎంసి చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, మరియు మంగాపురం తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మంగాపురం తండా గ్రామంలో బిఆర్ఎస్ మరియు వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీరందరిని నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు చినతండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు తేజవతు కోటేశ్వరరావు,మంగాపురం తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి భూక్యా కృష్ణ,భూక్యా సునీల్,పాల్తీయ వేణు గోపాల్, తేజవత్ నాగరాజు,వెంకట,బాణోతూ భాస్కర్,గణేష్,నాగరాజు,రాజా శంకర్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, శ్రీను, మురళి, రాంబాబు, కృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కోర్లకుంట నాగేశ్వరావు, సింగిల్ విండో చైర్మన్ ధీరవత్ బాలాజీ ఏఎంసి డైరెక్టర్ సీత నాయక్, మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ, తేజవత్ గొప్రియ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల హనుమంతరావు, మైసా శంకర్, గుడిపూడి ముక్కంటి, పొన్నగని రాంభాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ లో భారతదేశ శౌర్యాన్ని చాటిన వీరుడు నరేష్ కి సన్మానం,

**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో ఆగస్టు 18 ( సూర్య దిశ ) భారతదేశ ప్రధాని మోడీ దృఢ సంకల్పం నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల శక్తి మేళవింపే మహిళల సింధూరం నుండి మండిన భాస్వరం,ప్రపంచ యువనికపై ఈ దేశం ఎవ్వరికి ఎట్టి పరిస్థితుల్లోనూ తల వంచదు అని చాటి చెప్పిన గొప్ప యుద్ధ విజయం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డిగతవారం రోజులుగా బీజేపీ పార్టీ నిర్ణయం మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలకు కొనసాగింపుగా ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని సత్తా చాటిన నారపల్లి వాస్తవ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లె మాధవి బిక్షపతి కుమారుడు ఆర్మీ మేజర్ నరేష్ వారి స్వగృహంలో ఘణంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించారు ఈ సందర్భంగా మేజర్ నరేష్ మోడీ అధికారం చేపట్టిన తరువాత త్రివిధ దళాలకు అందిస్తున్న అధునాతన యుద్ధ సామాగ్రి అనుక్షణం త్రివిధ దళాలకు అన్ని వేళలా ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం వల్ల సైన్యం యొక్క నైతిక స్థైర్యం ఏ విధంగా పెరిగి శత్రుమూకలకు దీటైన సమాధానం చెప్పగలుగుతున్నామో తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.